క్లుప్తంగా

నేడు ముక్కోటి ఏకాదశి వేడుకలు

నర్సంపేట: పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో నేడు (శనివారం) ముక్కోటి ఏకాదశి వేడుకలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెల్లవారుజామున 5 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం జరుగుతుందని చెప్పారు. భక్తులు, మహిళల మంగళహారతులు, కోలాటాలతో ఉత్సవ మూర్తులను ఊరేగిస్తామన్నారు. వేడుకలను ఆలయ ప్రధాన అర్చకుడు సంపన్ను ముడుంబై రామానుజాచార్యులు నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దుబ్బ రమేశ్, బాల్నె సర్వేశం, వేంశెట్టి శ్రీనివాస్, చింతల నిరంజన్, రామగోని సుధాకర్, శింగిరికొండ రవీందర్, వీరమనేని వెంకటేశ్వర్‌రావు, దామోదర్, రేమిడి కట్టారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం కార్యదర్శిగా ఉమాదేవి



నర్సంపేట: కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా తక్కళ్లపల్లి ఉమాదేవి మహేశ్వర్, పట్టణ అధ్యక్షురాలిగా నూనె పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు ఉమాదేవికి, పద్మకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, కార్యదర్శి తక్కళ్లపల్లి ఉమాదేవి మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, సునీతరావు, ఓబీసీ సెల్ ఇన్‌చార్జ్ ఓర్సు తిరుపతి, నాయకులు ఆడెపు రమ, నాడెం విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి



రాయపర్తి : మండల కేంద్రంలోని కొత్త రాయపర్తికి చెందిన గారె సాయిలు అలియాస్ నక్క సాయిలు (105) శుక్రవారం మృతిచెందారు. ఇటీవల కాలుకు గాయం కావడంతో కొంత ఇబ్బంది పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. సాయిలుకు మనవలు, మనవరాళ్లు తదితరులతో కలిపి మొత్తం 40 మంది కుటుంబ సభ్యులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి పరామర్శ

రాయపర్తి: మండలంలోని కొలన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు గజ్జి శ్రీనివాస్‌ను అతడి తల్లి ఎలేంద్ర ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన క్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వంగాల నర్సయ్య, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్లెడ గ్రామంలో..

పర్వతగిరి: మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ముంజాల సమ్మయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంపెల్లి దేవేందర్ పరామర్శించారు. తొలుత సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్, కల్లెడ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముదురుకోళ్ల రమేశ్, జిల్లా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి సాయం

చెన్నారావుపేట: మండలంలోని అక్కల్‌చెడ గ్రామ కాంగ్రెస్ నాయకుడు అశోక్‌కు అతడి తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నాయకులు రూ.7,800లు నగదు సాయం శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, సర్పంచ్ తూటీ పావని, రమేశ్, పులిచేరు రాజేందర్, ఉపసర్పంచ్ బానోతు వీరన్న, వెంకన్న, స్వామి, వీరునాయక్, ముత్యం వీరన్న, కక్కెర్ల మధు, తేజావత్ శివ, ఈర్ల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

రూ 1.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత

సంగెం: మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కొప్పు రజితకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ 1.50 లక్షల ఎల్‌ఓసీని స్థానికులు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం అందజేశారు. రజిత మెదడు సంబంధిత సమస్యతో నిమ్స్ ఆస్పత్రిలో చేరగా శస్త్రచికిత్స జరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పందించి సకాలంలో రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. కాగా ఎల్‌ఓసీని స్థానికులతో రజితకు పంపించారు. ఎల్‌ఓసీ మంజూరీ పట్ల రజిత కుటుంబం మంత్రి సురేఖకు కృతజ్ఞతలు తెలిపింది.

నర్సంపేట: శ్రీఅభ్యాస్ హైస్కూల్లో..



నర్సంపేట: అక్షర ద స్కూల్‌లో..



వర్ధన్నపేట: ఆల్ఫోర్స్ స్కూల్‌లో బాలల నృత్యం



ఘనంగా గణిత దినోత్సవం

గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని డివిజన్‌వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. క్విజ్, ముగ్గుల, ఇతర పోటీలు నిర్వహించారు.

–సాక్షి నెట్‌వర్క్



రాయపర్తి: ప్రయోగాలను తిలకిస్తున్న టీచర్లు



నెక్కొండ : నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



చెన్నారావుపేట : సిద్దార్థలో..



వర్ధన్నపేట: ఉప్పరపల్లి పాఠశాలలో..



దుగ్గొండి: నాచినపల్లిలో..



నల్లబెల్లి: విద్యార్థులు వేసిన ముగ్గులు



నర్సంపేట రూరల్ : గురిజాల పాఠశాలలో..



పర్వతగిరి : విజ్‌డమ్ పాఠశాలలో..

ఫోరం సేవలను వినియోగించుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రతన్‌సింగ్

చెన్నారావుపేట: వినియోగవారుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రతన్‌సింగ్ కోరారు. మండలంలోని అమీనాబాద్‌లోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వినియోగదారులు విద్యార్థుల, మహిళల క్లబ్ ఆవిర్భావ వేడుకల్లో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. వినియోగదారులకు సేవలు అందించడానికి ప్రభుత్వం 2019లో చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని తెలిపారు. ప్రస్తుత ఆధునిక యుగంలో జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలను అరికట్టేలా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. వినియోగదారులు ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు తీసుకుంటే వస్తువు నాణ్యత ప్రమాణాలు లోపిస్తే సంబంధిత వ్యాపారిపై కేసు వేయొచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అనిల్‌కుమార్, గిరిగాని సుదర్శన్‌గౌడ్, కార్యదర్శి ఈగ సత్యనారాయణ, కోట డేవిడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట: స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు టీపీసీసీ ఉపాధ్యక్షుడు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం మార్యదపూర్వకంగా కలిశారు. పూలబొకె అందించారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి, ఇతర అంశాలపై నరేందర్‌రెడ్డితో నాగరాజు మాట్లాడారు.

వార్డులోని ప్రజాసమస్యలు పరిష్కరిస్తాం



డ్రెయినేజీ పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్

వర్ధన్నపేట: వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ప్రజాసమస్యలు పరిష్కరించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు కౌన్సిలర్ పాలకుర్తి సుజాత సారంగపాణి తెలిపారు. ఆ వార్డులో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో వార్డుకు రూ.10 లక్షలు చొప్పున మంజూరు చేయగా ఇప్పటికే రూ.5 లక్షలతో వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించామని చెప్పారు. ఎలాంటి సమస్యలున్నా ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. తాగునీటి, వీధి దీపాలు, పారిశుధ్యం, తదితర అంశాలపై ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి సన్మానం



సంగెం: మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఇంటర్ యూనివర్శిటీ సౌత్ జోన్ చెస్ టోర్నమెంట్ క్రీడాకారిణీ బోగోజు దేవికను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జయశ్రీ దిలీప్‌కుమార్, ఎంపీటీసీ రజిత రాజు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈనెల 26 నుంచి 30 వరకు చెన్నైలో జరగనున్న ఇంటర్ యూనివర్శిటీ సౌత్‌జోన్ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు కాకతీయ యూనివర్శిటీ జట్టుకు దేవిక ఎంపికైంది. గ్రామానికి చెందిన బోగోజు శ్రవణ్–రాజశ్రీ దంపతుల కూతురైన దేవిక వరంగల్‌లోని ఎల్‌బీ కళాశాలలో బీకాం మొదటి సంవత్సరం చదువుతోంది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మనోజ్‌కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల ఐక్యత అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న సదానందం

వర్ధన్నపేట: పెన్షనర్లు ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవడంతోపాటు సామాజిక సేవలు నిర్వహించడం అభినందనీయమని ఎస్‌టీఓ సదానందం అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఎస్‌జీఆర్‌ఈఏ) యూనిట్ కార్యాలయంలో అధ్యక్షుడు తుమ్మల ఎల్లయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సదానందం హాజరై మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులు సంఘాన్ని ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కారానికి పాటుపడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తొలుత మృతి చెందిన 11 మంది రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మశాంతి కోసం నిమిషం మౌనం పాటించారు. అనంతరం ఐదుగురు సీనియర్ సిటిజన్లను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. పెన్షనర్లకు రావాల్సిన మూడు పెండింగ్ డీఏలు, 2వ పీఆర్‌సీని విడుదల చేస్తూ ప్రతీనెల 1న పెన్షన్ అందించాలని తీర్మానం చేశారు. కోశాధికారి సోమనాథం నివేదికను ప్రవేశపెట్టి సభ ఆమోదం తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు హన్మకొండ సుధాకర్, ఎస్.శ్రీనివాస్, పి.సంజీవరావు, ఎస్.శ్రీనివాసరావు, సీహెచ్.సోమనాథం, ఎన్.జక్కిరెడ్డి, నర్సింగరావు, కె.యాదగిరి, దేవేందర్‌రావు, సీహెచ్.రమేశ్, టి.లలిత తదితరులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి చేయూత



సంగెం: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఎల్గూర్ స్టేషన్ గ్రామంలోని ముస్లిం కుటుంబానికి చెందిన రేష్మ వివాహానికి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ తరపున నాయకులు శుక్రవారం రూ.10 వేల నగదు అందజేశారు. నాయకులు గుమ్మడి హరిబాబు, కట్టస్వామి యాదవ్, గుగులోతు రమేశ్‌బాబు నాయక్, యాకూబ్ పాషా, రవీందర్‌నాయక్, మందాడి లక్ష్మారెడ్డి, తీగల రాజేశ్‌గౌడ్, సంపత్ పాల్గొన్నారు.

మూత్రశాలల నిర్మాణానికి శంకుస్థాపన



మూత్రశాలల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రేణుక వెంకన్న దంపతులు

ఖానాపురం: మండలంలోని ధర్మారావుపేటలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మాద్రాజు రేణుక వెంకన్న దంపతులు మూత్రశాలల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. తమ సొంత డబ్బుతో నాలుగు మూత్రశాలల, రెండు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు రేణుక వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెన్ను శృతి పూర్ణచందర్, ఎస్‌ఎంసీ చైర్మన్ బెల్లి యాకస్వామి మాట్లాడారు. పాఠశాలలో మూత్రశాలల, మరుగుదొడ్ల నిర్మాణాలకు రేణుక వెంకన్న దంపతులు డబ్బు వెచ్చించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డానియల్ పాల్ పాల్గొన్నారు.

'మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలి'



ఖానాపురం: మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) కళాశాలకు మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలని కోరుతూ ఏబీఎస్‌ఎఫ్ నాయకులు ఆర్‌సీఓ మనోహర్ రెడ్డి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ మాట్లాడారు. సొంత భవనం లేక కళాశాల అద్దె భవనాల్లో నడుస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. ఇకనైనా కళాశాలలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించడంతోపాటు పురుషులను తొలగించాలని, మహిళా ప్రిన్సిపాల్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు ప్రశాంత్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పడిపూజ



వర్ధన్నపేట: నృత్యం చేస్తున్న అయ్యప్పస్వాములు



నర్సంపేట : నైవేద్యం తీసుకొస్తున్న అన్నదాతలు

నర్సంపేట: నర్సంపేటలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్‌గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం 23వ మండల పూజా మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమం కొనసాగింది. అర్చకులు అయ్యప్పస్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిలువేరు వెంకట్రాజం సత్యమ్మ, స్వప్న జగన్‌మోహన్, బత్తుల బాలరాజు మంజుల, కొండి రమ సుదర్శన్, అఖిల, దుద్దుల అనిల్‌కుమార్ కృష్ణవేణి, మోతె సుదర్శన్‌రెడ్డి సునీత, ప్రణయ్‌రెడ్డి శృతి, గుడిమల్ల ఎల్లన్న సునీత, దానగిరి రాజేందర్ రాధాబాయి, ఉదయగిరి మహేశ్ రిషి, గుర్రాల సాంబరెడ్డి రాజేశ్వరి, కటారియా రాములు శారద అయ్యప్పస్వాములు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల కార్తీక్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల నగర సంకీర్తన

వర్ధన్నపేట: పట్టణంలో సీనియర్ గురుస్వాములు గడ్డం సంతోశ్ కుమార్, కంజర్ల మధు, మల్లెపాక అనిల్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు నగర సంకీర్తన నిర్వహించారు. పిరంగిగడ్డలోని మల్లికార్జునస్వామి ఆలయం నుంచి అయ్యప్పస్వామి విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ప్రతిష్ఠించి పట్టణంలో ఊరేగించారు. మహిళలు హారతులు పడుతూ కొబ్బరికాయలు కొడుతూ స్వాగతం పలికారు. అంబేద్కర్ సెంటర్ వద్ద స్వాములు కుంకుమ, సుగంధ ద్రవ్యాలు, పన్నీరు చల్లుకుంటూ చేసిన నృత్యం అలరించింది. భక్తులకు స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శివాలయంలో స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నర్సంపేట రూరల్ : జయముఖి కళాశాలలో..



వర్ధన్నపేట : కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ అరుణ

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు క్రీస్తు జన్మించిన పశువుల పాకను ఏర్పాటు చేసి, లైట్లు, బెలూన్లతో అలంకరించారు. యేసుక్రీస్తు జననాన్ని కళ్లకు కట్టేలా నాటక రూపంలో ప్రదర్శించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాటలు పాడి, క్రిస్మస్ గ్రీటింగ్స్ పంచుకోవడం విశేషం. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, అనిల్‌కుమార్, అశ్విన్‌కుమార్, అనిల్, బస్వరాజ్, స్మిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

వర్ధన్నపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోతు అరుణ, కమిషనర్ జోనాతో కలిసి కేక్ కట్ చేసి ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. తొలుత ఫాదర్స్ ఆధ్వర్యంలో క్రీస్తు గురించి కీర్తనలు, సందేశాలు అందించారు. వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు మంచాల రామకృష్ణ, పూజారి సుజాత రఘు, సుజాత సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ తీరు సరికాదు



నర్సంపేట: ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



రాయపర్తి : నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట: పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అన్నారు. ఇండియా కూటమి ఎంపీలను పార్లమెంటు నుంచి బహిష్కరించడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు, రాజేందర్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్షాల గొంతును నొక్కుతోందని విమర్శించారు. పార్లమెంటులోకి ఆగంతకులు వచ్చి నిరసన తెలపడం భద్రతా వైఫల్యానికి నిదర్శనం కాగా చర్చించడానికి ఇండియా కూటమి ప్రయత్నిస్తే భారీ సంఖ్యలో ఎంపీలను బహిష్కరించారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వైఫల్యాన్ని కప్పి పుచ్చుకునేందుకే నిరంకుశ విధానాలను అనుసరిస్తోందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిలువేరు రజని భారతి, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాశ్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

రాయపర్తి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎంపీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్, కాంగ్రెస్ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, కృష్ణమాచార్యులు, ముద్రబోయిన వెంకన్న, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెండ్లి మహేందర్‌రెడ్డి, కుంట రమేష్, అఫ్రోజ్‌ఖాన్, మచ్చ రమేష్, చిన్నపాక ఎల్లయ్య, ఈదులకంటి రవీందర్‌రెడ్డి, బండి కుమార్, ఎండీ ఖాజామియా, భగవాన్, మద్దెల వెంకటేష్, గుగులోతు విజయ్, యాకూబ్, కందుకూరి కృష్ణ, ఎం శ్రీనివాస్, కళ్యాణ్‌గౌడ్, నవీన్, పవన్, ఫెరోజ్, వెంకట్, సచిన్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

దుగ్గొండి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ మండలంలోని తిమ్మంపేటలో సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి కూనూరు సతీశ్ మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకలను పార్లమెంట్‌లో లేకుండా అప్రజాస్వామిక విధానాలను అవలంభించడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు పిల్లల చిరంజీవి, ఎలకంటి కుమారస్వామి, కొలువుల స్వామి, శ్రీరాముల ప్రశాంత్, కొత్తపల్లి రాజు, గట్టు మొగిలి, మంద రమేశ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకో

గీసుకొండ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరసనగా ఎంసీపీఐ(యు), ఆర్‌ఎంపీఐ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని మచ్చాపూర్ స్టేజీ వద్ద వరంగల్–నర్సంపేట రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. బీజేపీ పాలనలో ప్రజల జీవన విధానం దెబ్బతిందని తెలిపారు. రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడానికి ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు ఏకం కావాలన్నారు. కార్యక్రమంలో గోనె కుమారస్వామి, కనకం సంధ్య, కందికొండ కుమారస్వామి, పెండ్యాల మల్లయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.